క్లుప్తంగా

వర్షం.. హర్షం

నర్సంపేట : భానుడి భగభగల నడుమ ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తరుణంలోనే తొలకరి వర్షం పలకరించింది. నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో ఆదివారం రాత్రి 7 గంటల నుంచి కురిసిన అకాల వర్షానికి జనాలు, రైతులు పులకరించారు. వేడి తీవ్రత నుంచి ఉపశమనం పొందారని చెప్పవచ్చు. వర్షం పత్తి విత్తనాలు నాటిన రైతులకు ప్రాణం పోసింది. పలు మండలాల్లో పత్తి పంట సాగు చేసిన రైతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షం రైతులకు మేలు కలిగించింది.

నివాళి



నర్సంపేట : పట్టణంలోని కార్ల్ మార్క్స్ కాలనీకి చెందిన ఎంసీపీఐ(యూ) నాయకుడు దర్శనం నర్సయ్య ఆదివారం మృతి చెందగా ఆయన మృతదేహానికి ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు, మండల కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, ఏఐసీటీయూ జిల్లా అధ్యక్షుడు మాషుక్ ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం రాజమౌళి, మాషుక్ మాట్లాడారు. నర్సయ్య నిత్యం ప్రజాసమస్యలపై పోరాడారని చెప్పారు. నర్సయ్య మృతి పార్టీలకు, పేదలకు తీరని లోటన్నారు. కార్యక్రమంలో నాయకులు గజవెల్లి జగపతి, గణిపాక బిందు, జన్ను జమున, గుజ్జుల ప్రియాంక, జయ, భారతి, బాబా, ముప్పారపు రాజేందర్ పాల్గొన్నారు.

తాగుడుకు బానిసైన యువకుడి మృతి

రాయపర్తి : తాగుడుకు బానిసై యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎస్సై వద్దె సందీప్‌కుమార్ కథనం ప్రకారం.. వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లికి చెందిన చిన్నపాక ప్రశాంత్ (26) తల్లిదండ్రులు గతంలో మృతి చెందగా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన తన అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటున్నాడు. ప్రశాంత్ కొంతకాలంగా మద్యానికి బానిసై సరిగ్గా ఇంటికి వచ్చేవాడు కాదు. కాగా ప్రశాంత్ ఈనెల 1న మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. గ్రామస్తులు మండల కేంద్రంలోని మసీదు పక్కన సెల్ టవర్ సమీపంలో ప్రశాంత్ మృతి చెంది ఉండడాన్ని గుర్తించి కుటుంబీకులకు సమాచారం అందించారు. మృతుడి మేనమామ సరికిబోయిన వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ ఒకరు..



వెంకన్న (ఫైల్)

నెక్కొండ : మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన ఎడ వెంకన్న (45) వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందాడు. ఎస్సై కథనం ప్రకారం.. వెంకన్న ఈనెల 1న ప్రమాదానికి గురవగా స్థానికులు ఎంజీఎంకు తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



నెక్కొండ : మండల కేంద్రంలోని సూర్య థియేటర్ సమీపంలో ఆదివారం గుర్తు తెలియని యువకుడి (45) మృతదేహం లభ్యమైందని ఎస్సై మహేందర్ తెలిపారు. గ్రామ కార్యదర్శి ఫిర్యాదు చేయగా శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని నర్సంపేట ఏరియా ఆస్పత్రిలోని మార్చురీలో భద్రపర్చినట్టు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు

రాయపర్తి (వర్ధన్నపేట) : ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి లారీ ఢీకొట్టిన ఘటనలో దంపతులకు గాయాలయ్యాయి. ఈ ఘటన వర్ధన్నపేట పట్టణ శివారులోని డీసీ తండాలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి గ్రామ శివారులోని టీకులతండాకు చెందిన భూక్య యాకూబ్-నీలిమ దంపతులు ద్విచక్ర వాహనంపై వర్ధన్నపేటకు వస్తుండగా ప్రమాదవశాత్తు వెనకాల నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నీలిమకు తీవ్ర, యాకూబ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని విచారణ చేపట్టారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

గంగారం : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా ఏఎంఓ అజాద్, ఎంఈఓ శ్రీదేవి అన్నారు. మండలంలోని జంగాలపల్లి, కోయగుంపు, బావురుగొండ, వెంకమ్మగుంపు, పాఠశాలల్లో పనులు పూర్తి కాగా అభినందించారు. కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్, పూర్ణచందర్, సుధాకర్, ఎంఎస్ఓ నర్సింహారావు, ఏఈ శోభన్, సీఆర్పీ గిరిబాబు, రవి పాల్గొన్నారు.

నర్సంపేట : కాంగ్రెస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న రామానందం, నాయకులు



నర్సంపేట : మున్సిపల్ కార్యాలయంలో..



నర్సంపేట రూరల్ : దాసరిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో..



ఘనంగా ఆవిర్భావ వేడుకలు



దుగ్గొండి : తహసీల్దార్ కార్యాలయంలో..



దుగ్గొండి : పోలీస్‌స్టేషన్‌లో..

నర్సంపేట, పర్వతగిరి, దుగ్గొండి, ఖానాపురం, నెక్కొండ, రాయపర్తి, నల్లబెల్లి, సంగెం, వర్ధన్నపేట, గీసుకొండ, చెన్నారావుపేట, తదితర మండలాల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతోపాటు విద్యాసంస్థల్లో, గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించి ప్రసంగించారు. పలు చోట్ల అమరవీరుల స్తూపాలకు ఘనంగా నివాళులర్పించారు.

–సాక్షి నెట్‌వర్క్



నెక్కొండ : పోలీస్‌స్టేషన్‌లో..



పర్వతగిరి : ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో..



నెక్కొండ : పోలీస్‌స్టేషన్‌లో..



గీసుకొండ : మండల పరిషత్ కార్యాలయంలో..



నెక్కొండ : కాంగ్రెస్ కార్యాలయంలో..



వర్ధన్నపేట : మున్సిపల్ కార్యాలయంలో..



వర్ధన్నపేట : ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..



గీసుకొండ : ధర్మారంలో..



ఖానాపురం : జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ కిరణ్



ఖానాపురం : పోలీస్‌స్టేషన్‌లో..



ఖానాపురం : జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు



చెన్నారావుపేట : పీఏసీఎస్‌లో..



చెన్నారావుపేట : పోలీస్‌స్టేషన్‌లో..



చెన్నారావుపేట : తిమ్మరాయినిపహాడ్‌లో..



రాయపర్తి : మండల పరిషత్ కార్యాలయంలో..



రాయపర్తి : తహసీల్దార్ కార్యాలయంలో..



రాయపర్తి : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..



నల్లబెల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..



నల్లబెల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..



సంగెం : తహసీల్దార్ కార్యాలయంలో..



సంగెం : మండల పరిషత్ కార్యాలయంలో..



సంగెం : పోలీస్‌సేష్టన్‌లో ..

తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం



ఉద్యమకారులను సన్మానిస్తున్న నాయకులు

రాయపర్తి : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన వారిని మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులను ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉద్యమకారుల సేవలు మరువలేనివని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, పాలకుర్తి ఆలయ కమిటీ చైర్మన్ తిరుమల కృష్ణమాచార్యులు, టౌన్ కమిటీ అధ్యక్షుడు మచ్చ రమేశ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహమూద్, నాయకులు అఫ్రోజ్, చిత్ర మల్లయ్య, గుగులోతు శ్రీనివాస్, మచ్చ కుమారస్వామి, కృష్ణారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వనజారాణి, నాగేశ్వర్‌రావు, ఖాజామియా, విజయ్, శంకర్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నర్సంపేట రూరల్ : పూర్వఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వవిద్యార్థులు



దుగ్గొండి : తిమ్మంపేట హైస్కూల్‌లో పూర్వవిద్యార్థులు

నర్సంపేట రూరల్ : నర్సంపేటలోని న్యూ శ్రీ రఘు పబ్లిక్ స్కూల్‌కు చెందిన 2003–04 విద్యాసంవత్సరంలో పదో తరగతి విద్యార్థులు మహేశ్వరంలోని గ్రీన్ రిసార్ట్స్‌లో ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. అనంతరం తమకు విద్యాబోధన అందించిన నాటి ఉపాధ్యాయులను పూలబోకేలు అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు అనంతుల రమేశ్, రవీందర్, అశోక్, అర్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : మండలంలోని తిమ్మంపేటలోని ప్రభుత్వ హైస్కూల్‌లో 2006–07 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఘనంగా సమ్మేళనం నిర్వహించారు. నాటి తరగతి గదులను సందర్శించి స్నేహితులతో చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. కష్టాల్లో ఉన్న సహచరులను ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. చిన్ననాటి గురువులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో మోడెం సాగర్, కత్తి రఘు, సతీశ్, తిరుపతి, అశోక్, నరేశ్, భిక్షపతి, నాగేంద్రబాబు, వినోద్, విష్ణు, ప్రసాద్, మనోజ్, మహేందర్, అజయ్, ప్రశాంత్, నవీన్, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే ‘పీడీ’



తనిఖీ చేస్తున్న సీఐ రాజగోపాల్, అధికారులు

దుగ్గొండి : విత్తనాల కృత్రిమ కొరత సృష్టిస్తే సదరు డీలర్లపై పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేస్తామని సీఐ బుర్ర రాజగోపాల్ స్పష్టం చేశారు. మండలంలోని దుగ్గొండి, గిర్నిబావి గ్రామాల్లోని పలు ఎరువులు, పురుగు మందుల దుకాణాలను ఏఓ దయాకర్, డీటీ ఉమారాణితో కలిసి సీఐ రాజగోపాల్ ఆదివారం తనిఖీ చేశారు. స్టాకు, విక్రయాలు, నిల్వ, తదితర వివరాలపై విచారణ చేశారు. అనంతరం సీఐ మాట్లాడారు. పత్తి విత్తనాల కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు పూర్తి వివరాలు నమోదు చేసి బిల్లు ఇవ్వాలని స్పష్టం చేశారు. రైతులు పంట కాలం పూర్తయ్యే వరకు బిల్లులు భద్రపర్చుకోవాలని సూచించారు. గిర్నిబావిలో ఓ దుకాణ యజమాని యూస్–7067 విత్తనాలను అతడి బంధువులకు, ఇతర మండలాల రైతులకు విక్రయించినట్లు గుర్తించిన ఏఓ సదరు డీలర్‌ను మందలించారు. డిమాండ్ ఉన్న విత్తనాలు స్థానిక రైతులకు మాత్రమే విక్రయించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



కొత్తగూడ: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని జిల్లా ఏఎంఓ అజాద్ చంద్రశేఖర్ కోరారు. మండల కేంద్రంలోని రైతువేదికలో ఆదివారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని సూచించారు. నాణ్యమైన విద్య అందుతుందని తల్లితండ్రులకు భరోసా కల్పించాలని ఉపాధ్యాయులు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ రవీంద్రప్రసాద్ ఎంఈఓ శ్రీదేవి, ఏపీఎం గుర్లెపెల్లి శ్రీనివాస్, గుమ్మడి లక్ష్మనారాయణ పాల్గొన్నారు.

కంఠమహేశ్వరుడికి ప్రత్యేక పూజలు



తలపై బోనంతో వస్తున్న ఎమ్మెల్యే మాధవరెడ్డి, గౌడ కులస్తులు

ఖానాపురం : మండలంలోని మంగళవారిపేటలో గౌడ కులస్తులు కంఠమహేశ్వరస్వామికి ఆదివారం ఘనంగా ప్రత్యేక పూజలు చేసారు. డప్పుచప్పుళ్ల నడుమ బోనాలతో ఆలయానికి వెళ్లి సమర్పించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గ్రామానికి చేరుకుని కంఠమహేశ్వర స్వామి పూజల్లో పాల్గొని సందడి చేశారు. స్వయంగా నెత్తిన బోనమెత్తి గౌడ కులస్తులతో మమేకమయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. సమాజంలోని ప్రతీఒక్కరు భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, వేణుగోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కుమారస్వామి ఆశయాలను కొనసాగించాలి



నివాళులర్పిస్తున్న సమ్మయ్య, నాయకులు

నర్సంపేట : వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు మారెపల్లి కుమారస్వామి ఆశయాలను కొనసాగించాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు కోరారు. పట్టణంలోని సంఘం కార్యాలయంలో ఆదివారం కుమారస్వామి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి చిత్రపటానికి సమ్మయ్య, బాబు, తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సమ్మయ్య, బాబు మాట్లాడారు. కుమారస్వామి వ్యవసాయ కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అనేక పోరాటాలు నిర్మించారని చెప్పారు. కుమారస్వామిని గూండాలు హతమార్చడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి, నాయకులు బోళ్ల సాంబయ్య, మూగరోజు శారత, సదయ్య, అలివేలు, రాణి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

కోళ్లఫారం నిర్మాణాన్ని నిలిపేయాలని ఆందోళన

రాయపర్తి : మండలంలోని పన్యానాయక్‌తండా గ్రామ శివారులో ఇటీవల చేపట్టిన కోళ్లఫారం నిర్మాణాన్ని నిలిపేయాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్ భూక్య వెంకట్రామ్, ఎంపీటీసీ భూక్య క్రాంతి ఆధ్వర్యంలో తండావాసులు తండాలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆదివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వెంకట్రామ్, ఎంపీటీసీ క్రాంతి మాట్లాడారు. పన్యానాయక్‌తండాకు అతి సమీపంలో కోళ్లఫారం ఏర్పాటు చేస్తుండడంతో వ్యర్థాల దుర్వాసనతో తండాకు చెందిన ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వెలిబుచ్చారు. ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారులు స్పందించి కోళ్లఫారం నిర్మాణాన్ని వుంటపూ నిలిపివేయించాలని కోరారు. తొలుత తండాలోని రోడ్ల వెంట ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు భూక్య రాజారాం, నూనావత్ కిషన్, భూక్య లక్పతి, భూక్య బుచ్చన్న, భూక్య కమల్ సింగ్, భూక్య దీపక్, స్వామి, సంతోశ్, మాన్య, సోములు, రవి, బాలు, దోర్జన్, సుగుణమ్మ, రమేశ్, రాములు, అంబాలి, భారతి, తదితరులు పాల్గొన్నారు.